క్లుప్తంగా

'యూనిటీ'లో జాబ్‌మేళా

భువనగిరి: మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. హెటిరో డ్రగ్స్ లేబొరేటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో మొత్తం 50 మంది విద్యార్థులు పాల్గొనగా 12 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థులు ఆయన ఆభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, సరిత, ఏట సునిత, పారిజాత, అమూల్య, మహేష్, రవీందర్, కృష్ణ, హెటిరో డ్రగ్స్ లేబొరేటరీ డిపార్ట్‌మెంట్ బృందం పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్ల మండల కమిటీ ఎన్నిక

తుర్కపల్లి: తుర్కపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన గ్రామ పంచాయతీ వర్కర్ల సమావేశంలో ఆ సంఘం మండల కమిటీని రాష్ట్ర మహిళ కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరమ్మ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎరుకల స్వామిగౌడ్, గౌరవ అధ్యక్షుడిగా పల్లెపాటి నరసింహ, ప్రధాన కార్యదర్శులుగా నల్ల కరుణాకర్, ఇటికల కృష్ణ, తుడం గణేష్, కోశాధికారిగా తూటి గణేష్, ఉపాధ్యక్షులుగా మాడావత్ బాచ్య, గూగులోత్ శంకర్‌తోపాటు సభ్యులుగా మరికొందరు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నల్లకరుణకర్, ఇటికాల సుశీల, తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులు, నాయకుల ముందస్తు అరెస్ట్

చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం: రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) భూనిర్వాసితులు, వివిధ పార్టీల నాయకులను శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హైదరాబాద్ నుంచి నల్లగొండ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో నిర్వాసితులు అడ్డుకుంటారన్న సమాచారం మేరకు చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన పలువురిని వారి ఇళ్ల వద్దకు వెళ్లి అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. మంత్రి వెళ్లిపోయాక వ్యక్తిగత పూచికత్తుపై వారిని విడిచిపెట్టారు. చౌటుప్పల్ మండలానికి చెందిన ఆరుగురితోపాటు సర్పంచ్‌ల సంఘం జేఏసీ రాష్ట్ర ఆధ్యక్ష్యుడు సుర్వి యాదయ్య, బీఆర్ఎస్ నారాయణపురం మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ, నాయకులు తెలంగాణ భిక్షం, నలపరాజు రమేష్, అడేపు సురేష్, రాచకొండ గిరి, నాగార్జున, భూ నిర్వాసితులు నెల్లికంటి రాములు, మల్లేష్, ఐతరాజు రాములు, కొత్త యాదయ్య ఉన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

మోటకొండూర్: తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన, వాటి వల్ల కలిగే అనర్థాలు, ప్రభుత్వ పథకాలపై శనివారం అవగాహన కల్పించారు. యువత మత్తుకు బానిస కావద్దని సూచించారు. కార్యక్రమంలో ఎర్ర చరణ్ రాజ్, సుడి లావణ్య, మందుల కృష్ణ, భూపతి, సిద్దులు, మైసోల్ల సురేష్, రాచకొండ రంగన్న, గుండెల లింగస్వామి, గొల్లపల్లి కిట్టు, బోనాల నరేందర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సర్వే చేపట్టాలి

బీబీనగర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 30వ తేదీ వరకు హరిత విద్యాలయ రేటింగ్ సంబంధించి సర్వే చేపట్టాలని ఎంఈఓ సురేష్‌రెడ్డి సూచించారు. శనివారం బీబీనగర్ మండల కేంద్రంలోని ఏంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ రేటింగ్ పొందిన స్కూళ్లకు రూ.లక్ష ప్రోత్సాహకం ఇవ్వనున్నట్లు తెలిపారు.

పంచాయతీ కార్మికుడి మృతి

రామన్నపేట : మండలంలోని సూరారం గ్రామ పంచాయతీ కార్మికుడు కుశంగుల యాదయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీ అధికారులు, కార్మికులు శనివారం ఆయన మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం గ్రామపంచాయతీ నుంచి రూ.10 ఆర్థిక సహాయం అందించారు. అంతకు ముందు వైద్యఖర్చుల నిమిత్తం వివిధ గ్రామాల కార్యదర్శులు, ఉద్యోగులు రూ 50,500లు, గ్రామప్రజలు రూ.59వేల అందజేశారు.

పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

చౌటుప్పల్ రూరల్: పశువులను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని చౌటుప్పల్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆందోళ్ మైసమ్మ దేవాలయ సమీపంలో జాతీయ రహదారిపై వాహనాలు శనివారం తనిఖీలు చేస్తుండగా అక్రమంగా పశువులను తరలిస్తున్న ఓ డీసీఎంను పట్టుకున్నారు. వాహనంలో 19 ఆవులు, 32 ఎద్దులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. రాజమండ్రి నుంచి పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని కబేళాకు తరలిస్తున్నట్లు విచారణలో తెలిందన్నారు. దీంతో డీసీఎం డ్రైవర్ అమన్‌గల్‌కు చెందిన నేనావత్ భాస్కర్‌తోపాటు హైదరాబాద్‌లోని సైదాబాద్ సింగరేణి కాలనీకి చెందిన వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. పట్టుకున్న పశువులను గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

వీడని 'మూసీ' కష్టాలు


లోలెవల్ బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న వరద


పిల్లర్ల దశలో నిలిచిపోయిన హైలెవల్ బ్రిడ్జి (ఫైల్)

- రుద్రవెల్లి-జూలురు వద్ద లోలెవల్ బ్రిడ్జి మీదుగా పోటెత్తుతున్న వరద
- తొమ్మిదేళ్ల క్రితం నిలిచిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు
- బిల్లులు అందక మధ్యలోనే ఆపేసిన కాంట్రాక్టర్

బీబీనగర్: బీబీనగర్‌పోచంపల్లి మార్గంలో రుద్రవెల్లి-జూలురు గ్రామల మధ్య గల మూసీనదిపై నిర్మించతలపెట్టిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. దీంతో వాహనదారులకు మూసీ కష్టాలు తప్పడం లేదు. ఈ మార్గంలో ఈ మూసీనదిపై ఇప్పటి వరకు లోలెవల్ బ్రిడ్జి ఉండి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో భారీ వర్షాలు కురిసినప్పుడు బ్రిడ్జిపై నుంచి మూసీ ఉప్పొంగడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. బ్రిడ్జి పనులు పూర్తయితే సుమారు 40 గ్రామాల ప్రజల రాకపోకలకు తిప్పలు తప్పనున్నాయి.

నిలిచిన పనులు

2014 నవంబర్‌లో బీబీనగర్-పోచంపల్లి రోడ్డు విస్తరణకు రూ.22కోట్లు, బ్రిడ్జి నిర్మాణానికి రూ.4కోట్ల నిధులను అప్పటి ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మంజూరు చేయించారు. దీంతో 2016 మార్చి 6న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి జగదీష్‌రెడ్డి పనులకు శంకుస్థాపన చేశారు. కాగా భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించడంలో రైతుల డిమాండ్‌ను ప్రభుత్వం ఒప్పుకోలేదు. దీంతో నిర్వాసిత రైతులు పనులను అడ్డుకున్నారు. అనంతరం రైతులకు కొంత పరిహారం ఇవ్వగా పనులు ప్రారంభించి పిల్లర్ల దశ వరకు తేగా నిధుల కొరతతో తొమ్మిదేళ్లుగా పనులు నిలిచిపోయాయి. ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి బ్రిడ్జి పనుల పట్ల చొరవ తీసుకొని పనులు ప్రారంభమయ్యేలా చేశారు. కానీ, సదరు కాంట్రాక్టర్‌కు రావాల్సిన బకాయిలు రాకపోవడంతో పనులు నిలిపేశారు.

కొన్ని పిల్లర్లే పూర్తి..

కాంగ్రెస్ ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జికి రూ.10.80 కోట్లు నిధులు చేసింది. దీంతో 17 పిల్లర్లతో 300 మీటర్ల పొడవుతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం కొన్ని పిల్లర్ల పూర్తి కావడంతో స్లాబ్ హెర్ట్ పనులకు సెంట్రింగ్ వేసి వదిలేశారు. దీంతో చిన్నపాటి వర్షాలకు కూడా రాకపోకలు నిలిచిపోతున్నారు.

పునర్నిర్మాణంపై నిర్ణయం జరగలేదు

పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను సదరు కాంట్రాక్టర్ నిలిపివేశాడు. పునర్నిర్మాణ పనులపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. పనులను త్వరలోనే ప్రారంభించేందుకు ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

– బాలరాజు, ఆర్‌అండ్‌బీ, ఏఈ బీబీనగర్

కేసుల సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్


రామన్నపేట : లోక్ అదాలత్‌లో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి సబిత


ఆలేరు : కేసులు పరిష్కరిస్తున్న జడ్జి అజయ్‌కుమార్

రామన్నపేట : కేసులు సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత అన్నారు. శనివారం రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించి 491 కేసులు పరిష్కారం చూపారు. వీటిలో క్రిమినల్ కేసులు 107, ప్రీ లిటికేషన్ కేసులు 32, భూ వివాద కేసులు 4, పిట్టి కేసులు 348 పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి ఎస్.శిరీష, అదనపుజూనియర్ సివిల్‌కోర్టు జడ్జి వి.రత్నకుమారి, అధికారులు పాల్గొన్నారు.

ఆలేరులో 172 కేసుల పరిష్కారం

ఆలేరు: ఆలేరులోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. వివిధ మండలాల స్టేషన్లతోపాటు ఆబ్కారీకి చెందిన 150, పాతవి 22 కేసులను జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఆర్.అజయ్‌కుమార్ పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పలు కేసుల్లో కక్షిదారులు రూ.3,50,600 జరిమానా చెల్లించారు. కార్యక్రమంలో ఆలేరు సీఐ యాలాద్రి, ఎస్ఐ వినయ్, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


చౌటుప్పల్ : కేసు విచారిస్తున్న మహతీవైష్ణవి

లోక్ అదాలత్.. కక్షిదారులకు వరం

చౌటుప్పల్ : లోక్ అదాలత్ కక్షిదారులకు గొప్పవరమని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి మహతీవైష్ణవి తెలిపారు. శనివారం చౌటుప్పల్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో చౌటుప్పల్, నారాయణపురం, పోచంపల్లి మండలాల పరిధిలోని 11,562 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి, ప్రతినిధులు రాపోలు వేణు, అల్లి స్వాతి, రమేష్, జక్కర్తి శేఖర్, ఎండి.ఖయ్యూం, దేశగోని శ్రీశైలం, నకిరేకంటి జ్యోతి, న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, తాడూరి పరమేష్, కానుగుల వెంకటయ్య, బడుగు శ్రీకాంత్, పిట్టల భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

యాదగిరిగుట్ట: ప్రభుత్వ హాస్టళ్ల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జినుకల శ్యాంసుందర్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బాలికల హాస్టల్‌లో శనివానం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూలేని విధంగా జిల్లాలోని అన్ని షెడ్యూల్డ్ కులాల హాస్టళ్లలో ఒకేసారి తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో హాస్టల్ నిర్వాహకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోత్కూరు : కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జినుకల శ్యామ్‌సుందర్ అన్నారు. మోత్కూరులోని ఎస్సీ బాలుర, ఎస్సీ బాలికల హాస్టళ్లను శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టళ్లలోని పరిస్థితులను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. ఆయన వెంట వార్డెన్లు అశోక్, రాజాలుబాయి ఉన్నారు.


మోత్కూరు: యోగాసనాలు వేస్తున్న శ్యామ్‌ప్రసాద్

జిల్లా ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రెహమాన్

భువనగిరిటౌన్ : భువనగిరి లోని రహదారి బంగ్లాలో శనివారం జరిగిన మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా కమిటీ సమావేశంలో ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రెహమాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ రషీద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కమిటీ గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియబాని, గౌరవాధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా, కోశాధికారి భైరపాక సీరిల్, సహాయ కార్యదర్శి ఎండి బుర్హాన్, ఎండి సలవుద్దీన్, సభ్యులు జమాలుద్దీన్ పాల్గొన్నారు.

హాస్టళ్లలో వసతులు కల్పించాలి

భువనగిరి : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని ఎస్సీ బాలుర పాఠశాల, కళాశాల హాస్టళ్లను సందర్శించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సూరారం జాని, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్

వలిగొండ : ఈ నెల 16, 17 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16, 17 తేదీల్లో 15 కేంద్రాల్లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సభలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నాయకులు మాటూరి బాలరాజు, సిర్పంగి స్వామి, కూర శ్రీనివాస్, కందడి సత్తిరెడ్డి, మెరుగు వెంకటేశం, కర్ణ కంటి యాదయ్య, దుబ్బ లింగం, కవిడే సురేష్,భీమనబోయిన జంగయ్య,బూడిద మణెమ్మ తదితరులు పాల్గొన్నారు

బృందావన్ ఆనకట్టకు కొత్తగేట్లు బిగించాలి

మోత్కూరు: మోత్కూరు పరిధిలోని బిక్కేరు వాగుపై ఉన్న యాభై ఏళ్ల నాటి బృందావన్ ఆనకట్టకు మరమ్మతులు చేసి కొత్తగేట్లు బిగించి కాల్వ వెడల్పు చేసి సీసీ లైనింగ్ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరు బిక్కేరు వాగుపై ఉన్న బృందావన్ ఆనకట్ట గేట్ల కాల్వను సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వలో ఉన్న చెట్లు, చెత్తాచెదారం కూడా తొలగించాలన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్, మండల కమిటీ సభ్యులు కురుమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, ఎండి.ఫకృద్దీన్, సల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్ల దంపతులు ఆదర్శప్రాయులు


కొలనుపాకలో ఆరుట్ల దంపతుల స్థూపాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జీవితాంతం పోరాడిన ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి దంపతులు నేటి యువతకు ఆదర్శప్రాయులని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను పురష్కరించుకొని శనివారం ఆలేరు మండలంలోని కొలనుపాకలో ఆరుట్ల దంపతుల స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి పున్న బోయిన రవి, నాయకులు పోతు ప్రవీణ్, ఆంజనేయులు, గ్యార బిక్షపతి, మల్లయ్య, రాములు, మోత్కూరి ఐలయ్య, రాజయ్య, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే మొబైల్ బ్యాంకింగ్ సేవలు


మాట్లాడుతున్న పోలా శ్రీనివాస్

భువనగిరి : త్వరలోనే ఖాతాదారులకు మొబైల్ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు యాదాద్రి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ పోలా శ్రీనివాస్‌గుప్తా అన్నారు. శనివారం భువనగిరిలోని చాళుక్య బాంక్వెట్ హాల్‌లో జరిగిన సొసైటీ 3వ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీ స్థాపించిన రెండేళ్లలోనే రూ.1,350.50 లక్షల డిపాజిట్లు సేకరించామన్నారు. సమావేశంలో సీఈవో గోలనుకొండ రాంబాబు, వైస్ చైర్మన్ పోతంశెట్టి రవీందర్, డైరెక్టర్లు గోలనుకొండ స్వప్న, దూసరి చంద్రశేఖర్‌గౌడ్, దొంతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కరిపే నర్సింగ్‌రావు, బచ్చు శ్రీనివాస్, రేక ఆంజయ్య, వెంకటసురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

భువనగిరి : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని రోటరీ క్లబ్ 3150 చైర్మన్ ఫక్కీర్ కొండల్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని వైఎస్సార్ గార్డెన్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో 11 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం టేకుల సుభాష్‌కు ఉన్నత చదువుల కోసం రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, సుమంత్‌రెడ్డి, సిద్దిరాములు, యాదిగిరి, సద్ది వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి ఉపేందర్‌రావు, పద్మారెడ్డి, అశోక్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.


కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ నాయకులు

సీతారాం ఏచూరికి నివాళి

భూదాన్‌పోచంపల్లి: సీపీఎం జాతీయ మాజీ కార్యదర్శి, దివంగత నేత సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, విష్ణు, బుచ్చిరెడ్డి, మధు, జంగారెడ్డి, అశోక్, యాదగిరి, కృష్ణారెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను దూషించిన నాయకుడిపై ఫిర్యాదు

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను దూషించిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డిపై శనివారం మోత్కూరు పోలీస్ స్టేషన్‌లో దళిత సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. యాకూబ్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సంఘాల నాయకులు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో అంబేద్కర్ సంఘం మోత్కూరు మండల అధ్యక్షులు పల్లె భిక్షం, ఎమ్మార్పీఎస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ కూరెళ్ల శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు మెంట నగేష్ ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మినర్సింహారెడ్డి అన్నారు. శనివారం మోత్కూరులో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమన్నారు. సమావేశంలో తండ సత్తయ్య, లెంకల వేణు, కారుపోతుల శ్రీను, బొడ్డుపల్లి మైసయ్య, స్వామిరాయుడు, సమ్మయ్య, వీరస్వామి, నగేష్, శ్రీరాములు, పల్లె భిక్షం, శ్రీను, అన్నెపు నర్సింహ పాల్గొన్నారు.


మహిళను దూషించిన ముగ్గురి రిమాండ్

అడ్డగూడూరు: మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన ఓ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి దూషించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులకు వివరాలు వెల్లడించారు. వెల్దేవికి చెందిన ఉడుగు జయమ్మ తన తల్లిగారి గ్రామమైన అజీంపేటలో తన సొంతిల్లు అమ్మిన విషయంలో తన తమ్ముడు ఇటికాల పరశురాములుతో కొద్దిరోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం జయమ్మ తన కుమారుడు స్వామితో కలిసి తన తల్లిని చూడడానికి అజీంపేటలోని తన తమ్ముడు పరశురాములు ఇంటికి వెళ్లింది. దీంతో ఆమెతో తన తమ్ముడు గొడవపడ్డాడు. ఈ సమయంలో అక్కడే ఉన్న తన బాబాయి కుమారుడు ఇటికాల కుమార్ జయమ్మను కొట్టగా అడ్డగకోపోయిన తన కుమారుడు స్వామిని పరుశురాములు, ఇటికాల శ్రీనుతో కలిసి కర్రతో విచక్షణ రహితంగా కొట్టారు. అడ్డుకోబోయిన జయమ్మ పట్ల ఆ ముగ్గురు వ్యక్తులు అసభ్యకరంగా మాట్లాడారు. దీంతో జయమ్మ కుమారుడు స్వామి 100కు కాల్ చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై బాధితురాలు ఉడుగు జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించి ముగ్గురు వ్యక్తులను కోర్టులో హాజరుపరచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని నల్లగొండ జిల్లా జైలుకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలం కేంద్రానికి చెందిన మొగుదాల యాదయ్య, ఉప్పరగోని నర్సమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో వారి కుటుంబాలను శనివారం చల్లమల్ల కృష్ణారెడ్డి పరామర్శించారు. యాదయ్య కుటుంబానికి రూ.25వేలు, నర్సమ్మ కుటుంబ సభ్యులకు రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట రాసమల్ల యాదయ్య, చిలువేరు నరిసింహ, బైకని నరేందర్, మైలారం రాములు, గోపాల్ ఉన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు


మండల ఉత్తమ ఉపాధ్యాయులతో డీఈఓ సత్యనారాయణ తదితరులు

రాజాపేట: వృత్తిలో అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని డీఈఓ సత్యనారాయణ అన్నారు. శనివారం రాజాపేట మండల కేంద్రంలో మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌కే కన్వెన్షన్‌లో మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

15న వేలం పాటలు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ పరిధిలోని కిరాణ దుకాణ, తలనీలాలు, కొబ్బరి కాయల కొట్టు నిర్వహించడంతోపాటు టెంట్ సామగ్రి సమకూర్చిందుకు ఈనెల 15న వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి శనివారం తెలిపారు. వేలంలో పాల్గొన దల్చుకున్న వారు సకాలంలో రావాలని కోరారు.

షీటీమ్ అండగా ఉంటుంది

చౌటుప్పల్ : విద్యార్థినులకు షీటీమ్ అండగా ఉంటుందని షీటీమ్ డివిజన్ ఇన్‌చార్జి ప్రభుచరణ్ తెలిపారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ట్రినిటీ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సులో పాఠశాల చైర్మన్ కేవీబీ. కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఎస్ఐ అజయ్‌భార్గవ, ఉపాధ్యాయులు శివరాణి, శివాణి, శ్రీదేవి, అవనిజ, అలివేలు, సంధ్యారాణి, ఇందుశ్రీ, నోవాశ్రీ, వెంకటేష్ పాల్గొన్నారు.

బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలి

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరిగిన చింతపండు దొంగతనంలో బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు మంద శంకర్ మాదిగ కోరారు. శనివారం ఆలయ ఈఓ వెంకట్రావ్‌ను కలిసి వినతి అంతజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బూడిద జానీ, రేపాక స్వామి, ఎర్రగుంట ప్రభాకర్, బీబీనగరం లక్ష్మణ్ ఉన్నారు.

ఆలేరులో ముసురు

ఆలేరు: రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షం నుంచి తేరుకుంటున్న తరుణంలో ఆలేరు పట్టణంలో శనివారం ముసురు వాన కురియడంతో స్థానికుల్లో కలవరం మొదలైంది. ఉదయం నుంచి సాధారణంగా ఉన్న వాతావరణం సాయంత్రం చల్లబడి ముసురు రాత్రి వరకు వర్షం కురిసింది. పలు మార్గాలు చిత్తడిగా మారాయి.

సేవాపక్షోత్సవాలను విజయవంతం చేయాలి

బీబీనగర్: దేశ ప్రధాని పుట్టిన రోజు పురస్కరించుకుని ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టనున్న సేవా పక్షోత్సవాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పాశం భాస్కర్ కోరారు. శనివారం బీబీనగర్ మండల కేంద్రంలోని నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సదానందంగౌడ్, రామచందర్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రేణుక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ సేవాపక్షం జిల్లా కన్వీనర్ పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మోటకొండూరు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఝెల్లంల శ్రీధర్ రెడ్డి, బంధారపు లింగస్వామి, తండ కృష్ణ, సుల్తాన్ మహేందర్, గాజుల ప్రవీణ్ పాల్గొన్నారు.

గుండాల: సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణయ్య కోరారు. శనివారం గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ జిల్లా కోశాధికారి, మండల ఇన్‌చార్జి సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: సేవాపక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సేవా పక్షం కన్వీనర్ ఆకుల చంద్రమౌళి, కోకన్వీనర్ స్వాతి, మందోజు నవీన్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్‌గౌడ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బోడ బుచ్చిబాబు పాల్గొన్నారు.


మోటకొండూర్: మాట్లాడుతున్న బీజేపీ సేవాపక్షం జిల్లా కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి


యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య

రాజాపేట: సేవాపక్షం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్ కోరారు. శనివారం రాజాపేటలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం సేవా పక్షం కన్వీనర్ బూరుగు శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, మార్కశివ, బూరెల శ్రీవాణి, మెండు భగవాన్‌రెడ్డి, బొంగోని నరసయ్య పాల్గొన్నారు.

వలిగొండ : సేవాపక్షంలో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకవరం వైజయంతి అన్నారు. శనివారం వలిగొండ మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం వేములకొండకు చెందిన పలువురు నాయకులు ఆమె సమక్షంలో బీజేపీలో చేరగా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీఎన్ రెడ్డి, రాచకొండ కృష్ణ, మందుల లక్ష్మి, బచ్చు శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేష్, ఆనంద్, పుల్లయ్య, రామనర్సు, మంద నర్సింహా, లింగస్వామి, దయాకర్, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు

బొమ్మలరామారం : సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా బీజేపి శ్రేణులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సేవా పక్షం మండల కన్వీనర్ సురకంటి జంగారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి దాసరి మల్లేశం అన్నారు. బొమ్మలరామారంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో రంగారామాగౌడ్, వినోద్, రవిశంకర్, రవీందర్‌రెడ్డి, ఈశ్వర్ గౌడ్, సాయికుమార్, నర్సింహారెడ్డి, బాల్‌రాజు, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: సేవా పక్షోత్సవాలను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జి.నరోత్తమరెడ్డి అన్నారు, శనివారం భూదాన్‌పోచంపల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రవీందర్‌రెడ్డి, లావణ్య, చొక్కారెడ్డి, బస్వయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆలేరు: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో జాతీయ జెండాలు ఎగురవేయనున్నట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో రచ్చశ్రీనివాస్, ^ంకర్, నందగంగేష్, కృష్ణ, నరేందర్ పాల్గొన్నారు.